www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 07 | ఆగస్టు | 2025 పేజీలు : 8

## నేడు పాలస్తీనా సంఘీభావ ర్యాలీ

### -పెవిలియన్ మైదానం నుంచి ప్రదర్శన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడిని నిరసిస్తూ ప్రత్యామ్నాయ పౌర సమాజం (సిపిఐ) వామపక్ష పార్టీలు, బిజెపి యేతర పక్షాలు ఈ ర్యాలీకి నేతృత్వం వహించనున్నాయి. అమానవీయ దాడిలో వృద్దులు, పసిపిల్లలు, మహిళలలే ఎక్కువగా మరణిస్తున్నారని ఇప్పటికే వేలాది మంది మరణించారని ర్యాలీ నిర్వహకులు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ర్యాలీ నిర్వహణకు సంబంధించి గడిచిన 10 రోజులుగా విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్ర ప్రచారం, ర్యాలీలు, సోషల్ మీడియా ద్వారా ప్రచారం జరిగింది. బుధవారం సాయంత్రం గురువారం నాటి ర్యాలీ జయప్రదం కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు.

# తుదిశ్వాస విడిచిన పోరాట యోధుడు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఐ నేత అయోధ్య

### -సిపిఐ నాయకునిగా, ప్రజాప్రతినిధిగా విశిష్ట సేవలు
### -సమున్నత స్థాయిలో నిలిపిన అయోధ్య పోరాట శైలి







**ప్రజాపక్షం/ ఖమ్మం :** పోరాట యోధుడు తుదిశ్వాస విడిచాడు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం పరితపించిన ఓ గుండె ఆగిపోయింది. సమస్య ఏదైనా దాని పరిష్కారం కోసం తాను ఎంచుకున్న మార్గంలో పోరాడిన ధీరోదాత్తుడు రోడ్డు ప్రమాదంలో తుదిశ్వాస విడిచాడు. సిపిఐ అయోధ్యగా పేరొందిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య (72) బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట సమీపంలోని విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎస్‌వి కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వైద్య పరీక్షల కోసం హైద్రాబాద్ వెళ్తున్న క్రమంలో ముందు వెళ్తున్న వాహనాన్ని అయోధ్య ప్రయాణిస్తున్న వాహనం ఢీకొట్టడంతో అయోధ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అయోధ్య సతీమణి అనసూర్య గత సంవత్సరం మరణించగా అయోధ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అయోధ్య మృతి వార్త ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రతి ఒక్కరిని దిగ్భ్రాంతికి గురి చేసింది

మిగతా 2లో..

## మధిరలో పారిశ్రామిక పార్కులకు చేయూతనివ్వండి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మధిర నియోజక వర్గంలో రెండు పారిశ్రామిక పార్కులకు చేయూతనివ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కేంద్ర మంత్రి జితేంద్ర మాంజీని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు

### -కేంద్ర మంత్రికి భట్టి వినతి

బుధవారం ఢిల్లీలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్, ఎంపి మల్లు రవి లతో

మిగతా 2లో..

## ఏటిసి కోర్సులతో ఉపాధికి భరోసా



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** యువతకు ఏటిసి కోర్సులతో ఉపాధి, ఉద్యోగాలకు భరోసా లభిస్తుందని జిల్లాలోని నిరుద్యోగులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం టేకులపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థను అప్‌గ్రేడ్ చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్

మిగతా 2లో..

### -నూతనంగా ఏటిసి ఆరు కోర్సుల్లో యువతకు శిక్షణ
### -అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

# తుదిశ్వాస విడిచిన పోరాట యోధుడు

(మొదటిపేజీ తరువాయి)
కమ్యూనిస్టు నాయకునిగా తనదైన పోరాటశైలిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అయోధ్య గుర్తింపు పొందారు. చదివింది ప్రాథమిక విద్యే అయినా ఆయన ఆలోచన రీతి, పోరాటతత్వం ఎందరినో ఆయన అభిమానులుగా మార్చింది. పాకాలపాటి వెంకటేశ్వరరావు, మైసా కొండయ్య, దాట్ల వెంకటేశ్వర బాబు తదితరుల నేతృత్వంలో పువ్వాడ నాగేశ్వరరావు సూచనలు, సలహాలతో బలమైన కమ్యూనిస్టు ఉద్యమానికి అయోధ్య కృషి చేశారు. ఒకప్పుడు కేవలం ఐదువేల మంది జనాభాకు పరిమితమైన మణుగూరు జనాభా మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. అదే సమయంలో సింగరేణి గనులు ఇతరత్రా పరిశ్రమలు రావడంతో జనాభా పెరుగుదలతో పాటే కమ్యూనిస్టు పార్టీని కూడా విస్తరింపజేయడంలో ఆయన కీలక భూమిక పోషించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసితో పాటు అన్ని ప్రజా సంఘాలను బలోపేతం చేసిన అయోధ్య మణుగూరు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. మణుగూరు జెడ్పిటిసిగా గెలిచి ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిషత్ ఉపాధ్యక్షునిగా వ్యవహరించారు.

**అంచలంచెలుగా ఎదిగిన అయోధ్య...**

అయోధ్య కుటుంబం ఆది నుంచి కమ్యూనిస్టు పార్టీ కుటుంబమే. ఇప్పటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజక వర్గంలోని గానుగబండ గ్రామంలో బొల్లోజు నర్సయ్య చారి, ఈశ్వరమ్మ దంపతులకు మూడవ సంతానంగా అయోధ్య జన్మించారు. నర్సయ్యచారి కుటుంబం 1962 ప్రాంతంలో మణుగూరు ప్రాంతానికి వలస వచ్చింది. నర్సయ్య దంపతులు సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొన్నారు. బతుకుదెరువు కోసం ఈ ప్రాంతానికి వచ్చిన ఆ కుటుంబం ఇక్కడ కూడా కమ్యూనిస్టు పార్టీలో పనిచేయడం ప్రారంభించింది. రామానుజవరంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ప్రారంభమైన అయోధ్య జీవితం రాష్ట్ర కార్యవర్గ సభ్యుని స్థాయికి ఎదిగింది. మండల కార్యదర్శిగా, ఉమ్మడి ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యునిగా, కార్యదర్శి వర్గ సభ్యునిగా పనిచేసిన అయోధ్య ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పని చేస్తున్నారు.

**పలువురి సంతాపం...**

అయోధ్య మృతి వార్త తెలిసిన వెంటనే పలువురు తీవ్ర సంతాపాన్ని ఆయన



కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥ కె. నారాయణ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. నికార్సయిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తను అయోధ్య మృతితో కోల్పోయామన్నారు. యుక్త వయస్సు నుంచి కమ్యూనిస్టు పార్టీ పక్షాన పోరాడిన అయోధ్య భౌతికంగా దూరమైన ప్రజల హృదిలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.

**కూనంనేని సంతాపం...**

అయోధ్య మృతితో కమ్యూనిస్టు పార్టీ ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయిందని తాను వ్యక్తిగతంగా తనకు అత్యంత ఆప్తుడైన పార్టీ నాయకున్ని కోల్పోయానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆయన మృతి కమ్యూనిస్టు పార్టీకే కాదు యావత్ పేద ప్రజలకు తీవ్ర నష్టమని మణుగూరు ప్రాంతం ఒక పోరాట యోధున్ని కోల్పోయిందన్నారు.

**ఉప ముఖ్యమంత్రి భట్టి సంతాపం...**

అయోధ్య మృతి పట్ల ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రజల



పక్షాన పని చేసే ఓ నాయకున్ని ఖమ్మంజిల్లా కోల్పోయిందని అయోధ్య మృతి అత్యంత బాధాకరమన్నారు. ప్రజల కోసం పని చేసే వ్యక్తులు మరణించడం ఆయా పార్టీలకే కాదు సంబంధిత ప్రజలకు తీవ్ర నష్టమని అయోధ్య నీతికి, నిజాయితీకి కట్టుబడిన వ్యక్తిగా పేరొందారని ఆయన తెలిపారు.

**రెవెన్యూ మంత్రి పొంగులేటి సంతాపం...**

అయోధ్య మృతి పట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజా హక్కుల కోసం నిబద్ధతతో పోరాడిన కమ్యూనిస్టు యోధుడిగా అయోధ్య గుర్తిండిపోతారని ఆయన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటన్నారు. సిపిఎం జిల్లా కమిటీ అయోధ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపింది. అయోధ్య మృతితో వామపక్ష ఉద్యమం పోరాడే యోధున్ని కోల్పోయిందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ సహా పలు రాజకీయ పార్టీలు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

# ఏటిసి కోర్సులతో ఉపాధికి భరోసా

(మొదటిపేజీ తరువాయి)
దురిశెట్టి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటిసి నూతన భవనంలో ఏర్పాటు చేస్తున్న అత్యాధునిక మిషనరీలను పరిశీలించారు. పరికరాల పనితీరును ట్రైనర్స్, అధికారులను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు, యువతకు కావాల్సిన సౌకర్యాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐటిఐలు ఇప్పుడు కొత్త సాంకేతికతతో అత్యాధునీక వసతులు, ల్యాబ్‌లు, టాటా టెక్నాలజీస్ సహకారంతో యువతకు నైపుణ్యతతో కూడిన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. పలు రకాల మిషనరీపై రియల్ టైమ్ ప్రాక్టికల్ ట్రైనింగ్, ఇంతకు ముందు ఎప్పుడు లేనటువంటి అత్యాధునీక పరికరాలతో శిక్షణ ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో శిక్షణ ఇస్తామని తెలిపారు. మిషనరీపై పని చేస్తూనే పని నేర్చుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉద్యోగాలకు, సొంత వ్యాపారం చేసుకోవడా నికి వీలుగా రూపొందించిన పలు కోర్సులు, ఇండస్ట్రీ అవసరాలకు తగినవిధంగా డిజైన్ చేసిన పూర్తి స్థాయి శిక్షణ అందిస్తామని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏటిసి కోర్సులు పొందెందుకు అర్హులన్నారు.ఈ కోర్సులతో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టెంట్స్ వారితో



సమన్వయం చేసుకుని ఈ కోర్సును డిజైన్ చేశామన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని విని యోగించుకుని కోర్సులో జాయిన్ కావాలని కలెక్టర్ తెలిపారు. ఏటిసి కోర్సులకు సంబంధించి ప్రాక్టికల్ నిర్వహణకు అవసరమైన పరిక రాలను నూతనంగా నిర్మించిన భవనంలో అమర్చడం వల్ల విద్యా ర్థులకు మరింత నాణ్యమైన బోధన అందుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస రావు, శిక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

# మధిరలో పారిశ్రామిక పార్కులకు చేయూతనివ్వండి

(మొదటిపేజీ తరువాయి)
కలిసి ఆయనకు విన్నవించారు. మంత్రిని కలిసిన మల్లు భట్టివిక్రమార్క ఆయనకు జ్ఞాపికను అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రతి నియోజక వర్గంలోనూ సూక్ష, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేస్తూ ఆ రంగంలో పురోగమిస్తుందన్నారు. మధిర నియోజక వర్గంలో మధిర మండలంలోని ఎండపల్లి, ఎర్రుపాలెం మండలంలోని రేమిడిచర్ల గ్రామాల్లో సూక్ష, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని ఇందుకు సరిపడ యండపల్లిలో 85 ఎకరాలు, రేమిడిచర్లలో 60 ఎకరాలు కేటాయించినట్లు విక్రమార్క తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి 65కు ఈ భూములు సమీపంలో ఉండడంతో పాటు సమీప పట్టణాలు, రైల్వే నెట్ వర్క్‌లు, పోర్ట్‌లకు అనుసంధానంగా ఉన్నాయన్నారు. వెనకబడిన ఎస్సి వర్గాలతో పాటు యువతకు పారిశ్రామిక అవకాశాలు కలిసి వస్తాయని ఐదు వేల మందికి ప్రత్యక్షంగా, 15 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రాజెక్టుల ముందస్తు అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వ లేఖలు కోరిందని ఎంఎస్ఎంఈ సిడిపి పథకం ద్వారా కేంద్రం నుంచి ఆర్థిక సాయం ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. చిన్నస్థాయి ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో హాస్టళ్లు, కిచెన్లు, టెస్టింగ్ సెంటర్లు, టాయిలెట్లు, ఇతర సాధారణ వసతులు ఉంటాయని వ్యాపారాభివృద్ధి, ఉత్పత్తి ఆవిష్కరణ, మార్కెటింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మహిళా ప్రాధాన్యత కలిగిన సంస్థలకు స్త్రీ శక్తి పథకం ద్వారా రుణాలు అందించనున్నామని భట్టి విక్రమార్క వివరించారు. ప్రయోజనాత్మక కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ రాష్ట్రం కీలకంగా వ్యవహరించనుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

ప్రజాపక్షం/చింతకాని : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సత్తా చాటాలని టీడీపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. బుధవారం చింతకాని మండల టీడీపీ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం మండల అధ్యక్షుడు తెలుకుంట్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ చింతకాని మండలంలో టీడీపీ



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధాన భూమిక పోషించనున్నదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీష్ చంద్ర, బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు నన్నక రామారావు, నాయకులు సున్నా తాజుద్దీన్, నన్నక గోపాలరావు, పెంట్యాల రామారావు, మల్లెల వెంకటేశ్వర్లు , కూచిపుడి సతీష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి

ప్రజాపక్షం/పాల్వంచ: ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర సాధన కోసం రాజీ లేని పోరాటం చేసిన గొప్ప నాయకులు ఆచార్య జయశంకర్ సార్ అని తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో పాల్వంచలో



బుదవారం తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్ 91వ, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 1952వ, సంవత్సరంలోనే నదీ జలాల వాటాల పంపిణీలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టిన ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బుడగం నాగేశ్వరరావు, నబీ సాహెబ్, రషీద్, దేవదానం, రవూఫ్, శ్రీపాద సత్యనారాయణ, శనగ వెంకటేశ్వర్లు, రామచంద ర్‌రావు, శ్రీను, ఆంజనేయులు, గొర్ల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాక్షం/చింతకాని : మండల పరిధిలోని కొదుమూరు గ్రామానికి చెందిన గాదుదల మల్లయ్య అనే వ్యక్తిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లయ్య మంగళవారం రాత్రి తన భార్యతో గొడవపెట్టుకుని కొదుతుంగా అడ్డుగా వెళ్లిన అత్త నక్కనబోయిన విజయమ్మను కర్రతో తలపై కొట్టడంతో ఆమె తలకు గాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత జయశంకర్

**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్త పల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా జయశంకర్ నిలిచారన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపివో ఎ. శ్రీనివాస్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కెఎంసి కార్యాలయంలో...**

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, మున్సిపల్ అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# వైరా ఎస్సై పి.రామారావును సన్మానించిన జర్నలిస్టులు

**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎస్సై పి.రామారావు తన విధులు నిర్వహిస్తూ సమాజ సేవా కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ప్రజాపక్షం బ్యూరో టియుడబ్ల్యు ఐజెయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అన్నారు. తల్లాడ ఆర్బి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో వైరా ఎస్సై పి.రామారావును తల్లాడ, ప్రజాపక్షం జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బహదూర్ సీతారాముల, టికె.ప్రసన్నతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సై పి.రామారావు కృత్రిమ కాలు ఏర్పాటు విషయంలో ఎంతో చొరవ చూపుతూ ఎంతోమంది వికలాంగులకు అండగా నిలబడి వారు నడిచే విధంగా కాలు ఏర్పాటు చేయడంలో తనవంతు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని అలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



# న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం గాంధిచౌక్ వర్తక సంఘం(చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం)లో జరిగిన జాతీయస్థాయి ఆల్ స్టైల్ కరాటే అండ్ కుంగ్‌ఫూ చాంపియన్ షిప్ 2025లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో పాల్గొని ఓవరాల్ కరాటే చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకోవడం జరిగింది. కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు , డైరెక్టర్ కుర్రా సుమన్ జాతీయస్థాయి కరాటేలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. వివిధ కేటగిరీల్లో పాల్గొని మెడల్స్ సాధించారు. అందులో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థులు టి.గౌతమ్, ఎ.అమృత, బి.భానుప్రకాష్, ఎం.డియోన్, బి.శ్రావణ్, పి.కినిత్, పి.సాయిదీక్షిత్, డి.ధీరజ్, ఎం.భవ్యశ్రీ, వి.ప్రణవిదీష్ ఉండగా, సిల్వర్ మెడల్ సాధించిన వారు సిహెచ్.శ్రీకర్, కె.మణికంఠ, వి.నవీన నిశిత్, ఎన్.జోషిత, వి.పవన్‌రెడ్డి, ఎం.రిధిమ, కె.ఉషశ్రీ, ఎ.రాహుల్‌రెడ్డి ఉన్నారు. బ్రౌన్ మెడల్ సాధించిన వారిలో షేక్ ముషాహిద్, ఎం.ప్రైసి, కె.సాత్విక్, సిహెచ్.జస్వంత్ కృష్ణ, షేక్ అష్రఫ్, ఐ.అక్షర, ఎ.సాయి శ్రీనిజ., జి.నాగ ఉత్తేజ్‌రెడ్డి, సిహెచ్.గౌతమ్, డి.సాత్విక, ఎస్.ఉపేక్ష, ఎన్.ఆదిత్య, వి.ఉదయ్ మహేంద్‌రెడ్డి, ఎ.నిశాంత్, కె.సహస్ర, టి.పాన్యశ్రీ, సిహెచ్.నిరంజని, సిహెచ్.మయుక్తిక, ఎ.పార్థసారధి ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతే



కరాటే అనేది ఒక యుద్ధకళ. అలాంటి యుద్ధ కళను పాఠశాలలో ప్రవేశపెట్టి కరాటే కోచ్ సహాయంలో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణగా ఓర్పుతో సాహసోపేతమైన కరాటేను నేర్చుకోవడమే కాకుండా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని వివిధ పథకాలను సాధించడం నిజంగా అభినందనీయమని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కళ బాలికలకు అత్యవసరం కాబట్టి ప్రతి బాలిక తమని తాము రక్షించుకోవడానికి కరాటే విద్య చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, పాఠశాల ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, కరాటే మాస్టార్ మహబూబ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**ప్రజాపక్షం/కల్లూరు:** మధ్యాహ్న భోజనం కార్మికుల అక్రమ అరెస్టులను ఉద్యమాలను ఆపలేరని సిపిఐ ఏఐటియుసి మండల సమితి లు బుధవారం జరిగిన సమావేశంలో ఖండించారు. పెండింగ్ వేతనాలు, బిల్లులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నెలకు పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకు ఖమ్మం కలెక్టరేట్ వద్ద ధర్నాకు వెళ్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను బుధవారం ముందస్తుగా అరెస్టు చేయడంతో మండల కార్మిక సంఘాలు కమిటీలు ఖండించాయి. బుధవారం సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఉద్యమాన్ని ఈ విధంగా అణగదొక్కేందుకు ప్రయత్నించడంతో అరెస్టులు చేయడం తో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బుధవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. ఆందోళనలు సమ్మెలు చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని ఈ విషయమై ప్రభుత్వంఅరెస్టు చేయడం పాఠశాలలో గత నవంబర్ నుంచి నేటి వరకు ఇప్పటి వరకు సుమారుగా కోటి రూపాయలు వరకు ఒక్క మండలం వరకే బకాయిలు రావాల్సి ఉండగా నేటి వరకు ఖాతాలలో జమ కాకపోవడం అప్పులు పాలై కుటుంబాలు పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. మరో వారం రోజుల్లో బిల్లులు వేతనాలు పడనిచో నిరవధిక సమ్మె చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అధ్యక్షులు పాగా సత్యావతి, నాయకులు పరిగడుపు సుశీల, నాగేంద్ర, అలివేలు, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.




# స్మార్ట్‌కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన కలెక్టర్





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన జ్యూట్ బ్యాగులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య లతో కలిసి పర్యావరణ హితమైన జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత జ్యూట్ బ్యాగులను ఉపయోగించాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగులతో పర్యావరణానికి, భూ మాతాకు తీవ్రంగా నష్టం కలుగుతుందన్నారు. తద్వారా ప్రజలకు అనారోగ్యం కలుగుతుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రత్యేకంగా జ్యూట్ బ్యాగులను తయారు చేయించి విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజలకు అందిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ఛాంపియన్ షిప్ ట్రోఫిని గెలుచుకున్నారు. అండర్ 12 బాలుర కటా విభాగంలో ఎస్‌కె ఉబైద్ బంగారు పతకాన్ని, ఎస్‌కె రిహాన్ సిల్వర్ మెడల్‌ను గెలుచుకున్నాడు. అండర్ 12 బాలికల విభాగంలో డి. దీక్షిత బంగారు పతకాన్ని, అండర్ 10 బాలుర విభాగంలో ఎన్. పృథ్వీరాజ్ బంగారు పతకాన్ని సాధించారు. సౌత్ ఇండియా స్థాయిలో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థులు తమ కరాటే నైపుణ్యాలను ప్రదర్శించి ఛాంపియన్ షిప్ ట్రోఫిని కూడా కైవసం చేసుకుని ప్రముఖుల అభినందనలు పొందారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో డైరెక్టర్లు కె. శ్రీధర్‌రావు, కృష్ణవేణి లు బంగారు పతకాలు, ట్రోఫీ లు సాధించిన విద్యార్థులను అభినందించారు. 10, 12 సంవత్సరాల వయస్సులోనే కరాటేలో సౌత్ ఇండియా ఛాంపియన్ షిప్ ట్రోఫిని గెలుచుకోవడం హర్షణీయమన్నారు. తమ పాఠశాలలో ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ఉన్నత ప్రణాళికలు అమలు పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పివిఆర్ మురళిమోహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గన్నవరానికి ఇంచార్జి సెక్రటరీ కేటాయింపు







**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గన్నవరం గ్రామపంచాయతీకి గత వారం రోజులుగా పంచాయతీ సెక్రటరీ లేకపోవడంతో ప్రజాపక్షం దినపత్రికలో గన్నవరానికి గ్రామ కార్యదర్శి కావలెను అనే శీర్షికను ప్రచురించడం జరిగింది. ఈ శీర్షికకు స్పందించిన అధికారులు వైరా మండలం పుణ్యపురంలో గ్రామ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావుకు గన్నవరం సెక్రటరీగా అదనపు బాధ్యతలను అప్పగించారు. జులై31 వరకు గన్యనవరం సెక్రటరీగా విధులు కొనసాగించిన వెంకటేశ్వరరావు పదవీవిరమణ చేయడంతో ఖాళీ అయిన ఆ గ్రామ కార్యదర్శిని నియమించకపోవడంతో ఏడు రోజులు గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# సెప్టెంబర్ మూడు లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం విజయ డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 షెట్టర్లు అద్దె ప్రతిపాదికన కేటాయించుటకు గాను సెప్టెంబర్ మూడు లోగా టెండర్ దరఖాస్తులు సమర్పించాలని డెయిరీ ఉప సంచాలకులు కె. రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 షెట్టర్లు నెలసరి అద్దె ప్రతిపాదికన కనిష్టంగా నెలకు రూ. 25వేలు మరియు 18 శాతం జిఎస్టితో చెల్లించుటకు ఆసక్తి గల వారు రూ. 2వేలు చెల్లించి టెండర్ ఫారాలు స్వీకరించాలన్నారు. పూరించిన టెండర్ ఫారాలను సెప్టెంబర్ మూడు లోపు ఖమ్మం పాల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నందు రూ. 20వేల ఈఎండి డిమాండ్ డ్రాఫ్ట్‌తో మేనేజింగ్ డైరెక్టర్ టిజిడిడిసిఎఫ్ హైదరాబాద్ పేరున డిడి చెల్లించి దరఖాస్తులు సమర్పించాలన్నారు. సెప్టెంబర్ మూడు మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉప సంచాలకుల కార్యాలయం నందు దరఖాస్తులు సమర్పించాలని అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్లు తెరవడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9121160540, 9959877109 నెంబర్లను సంప్రదించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు తెలిపారు.

# ట్రోఫీకి రమేష్ స్కై స్కూల్ విద్యార్థులు




**ప్రజాపక్షం/పెనుబల్లి:** ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధి మెమోరియల్ అండర్ 14 పోటీల్లో పెనుబల్లి రమేష్ స్కై స్కూల్‌కు చెందిన 15 మంది విద్యార్థులు క్రికెట్ పోటీల్లో పాల్గొనేందుకు బుధవారం కొత్తగూడెం వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రమేష్ బాబు, కరెస్పాండెంట్ కే లలిత, భవాని, టీం కోచ్ మారుతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది : ఎమ్మెల్యే పాయం



ప్రజాపక్షం/పినపాక: సిపిఐ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య చారి బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం చాలా బాధాకరం అన్నారు. పినపాక నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అయోధ్య చేసిన సేవలు మరువలేనివన్నారు. వారి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు ప్రజాహక్కుల కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన అయోధ్య ఇక లేరు అన్న విషయాన్ని నమ్మలేకపోతున్నాను అన్నారు. అయోధ్యతో నాకు వ్యక్తిగతంగా చాలా అనుబంధం ఉందని, ఆయన మరణం నన్ను తీవ్రంగా కలచి వేసిందని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని ధైర్యంగా తట్టుకుని ముందుకు సాగాలని నా సానుభూతిని తెలియజేస్తున్నట్లు పాయం తెలిపారు.

## అయోధ్య మృతి పట్ల ఎంపి వద్దిరాజు దిగ్భ్రాంతి

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సిపిఐ సీనియర్ నేత బొల్లోజు అయోధ్య ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అయోధ్య మృతి చెందారు. ఆయన మరణం పట్ల ఎంపి వద్దిరాజు రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి పినపాక నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ నేతగా అక్కడి గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆయన ఎనలేని సేవలు చేశారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సిపిఐ శ్రేణులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### మాజీ ఎంపి నామ సంతాపం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్పి మాజీ వైస్ ఛైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం బాధాకరమని ఆయన మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల చరిత్ర కలిగిన కమ్యూనిస్టు యోధుడని, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకులు అయోధ్య అన్నారు. అయోధ్య మృతి వామపక్ష రాజకీయాలకు, ముఖ్యంగా సిపిఐ పార్టీకి తీరని లోటన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరంగా పోరాడిన నాయకుడని కొనియాడారు. అయోధ్య కుటుంబ సభ్యులకు , సిపిఐ శ్రేణులకు నామ నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### ఎంపి రఘురాంరెడ్డి సంతాపం


ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మంజిల్లా జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో బుధవారం మృతిచెందారు. ఆయన మృతిపట్ల ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అయోధ్య మృతి సిపిఐ పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటన్నారు. పినపాక నియోజక వర్గంలో ప్రజల పక్షాన ఉద్యమాలు సాగించిన అయోధ్య లేని లోటు ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. ఆయన మృతిపట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు ఎంపి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## గౌరారంలో తల్లిపాల వారోత్సవాలు



ప్రజాపక్షం/పెనుబల్లి: పెనుబల్లి మండలం, గౌరారం గ్రామపంచాయతీ ఉప్పల చిలక అంగన్‌వాడి సెంటర్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాన్ని పెనుబల్లి సర్కిల్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిపాలపై అవగాహన కల్పించటం, గ్రామపంచాయతీ పరిధిలోని గర్భిణీలకు బాలింతలకు తల్లిపాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్స్ సుజాత, సుబ్బమ్మ, తిరుపతమ్మ, సుభద్ర, హెల్పర్ నాగమణి, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## శుభ్రం చేయని మంచినీటి ట్యాంకులు



ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న మంచినీటి ట్యాంకులకు ఉన్న ఇనుప నిచ్చెనలు తుప్పు పట్టి పాడు కావడంతో అవి పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యంతో నీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడం వల్ల అవే నీరు గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్య అవసరాలకు వాడుకోవడం వలన దురద, జలుబు, దగ్గులు వస్తున్నాయని దీని వలన వారు ఇబ్బంది పడుతున్నట్లు తెలుపుతున్నారు. మండల పరిధిలోని పేరువంచ, మర్లపాడు, చెన్నూరు, చంద్రుపట్ల, రఘునాథ్ గూడెం, లింగాల, మరో కొన్నిగ్రామాలలో మొత్తం 15 ట్యాంకులకు ఉన్న నిచ్చెనలు తుప్పుపట్టి పాడు కావడంతో పంచాయతీ సిబ్బంది ఎక్కలేక భయభ్రాంతులకు గురై ట్యాంకులను శుభ్రం చేయడం లేదని తెలియ వచ్చింది. ఈ విషయమై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏమని పంచాయతీ కార్యదర్శులను ప్రత్యేక అధికారులను ప్రశ్నించగా నిధులు కొరతతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటున్నారు. అయితే ప్రజా ఆరోగ్యాన్ని గాలిలో కలుపుతారా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# అలంకారమే.. ఆడింది శూన్యమే..!

**అక్కరకు రాని క్రీడా స్థలాలు, పరికరాలు**
**గ్రామాలకు ఆమడ దూరంలో మైదానాలు**
**వృధా అవుతున్న రూ.లక్షల ప్రజాధనం**






ప్రజాపక్షం/పినపాక: గ్రామాల్లోని యువత, విద్యార్థులకు ఆటలతో ఆరోగ్యమైన జీవితం అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. అంత వరకు బాగానే ఉన్నా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో వాటి నిర్వహణ ఆయా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మారాయి. లక్షల రూపాయల నిధులు ఖర్చు చేసి నిర్మించినా క్రీడా మైదానాలు నిరుపయోగంగా మారాయి. ప్రజాప్రతినిధులు, అధికారులకు ఖర్చులకు నిధులుగా మారాయి. తప్పితే వాటి వల్ల ప్రయోజనం కల్పించని దుస్థితి గ్రామాల్లో నెలకొంది. గ్రామీణ యువత క్రీడల్లో రాణించేందుకు గత బీఆర్ఎస్ సర్కారు ఒక్కో గ్రామానికి ఒక క్రీడాప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. అందుకు అవసరమైన నిధులను జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా సమకూర్చింది. కాని ఈమైదానాల వల్ల ఎవరికీ లబ్ధిచేకూరని పరిస్థితి నెలకొంది.కొన్ని గ్రామపంచాయతీల్లో బోర్డులు ఏర్పాటు చేసి మమ అనిపించారు. మరికొన్ని గ్రామాల్లో క్రీడా మైదానాల్లో ఒక్కరోజు కూడా ఆడినదాఖలాలు లేవు. కేవలం అలంకారప్రాయంగా మారాయి. మండలంలో 23గ్రామపంచాయతీలుండగా అన్ని గ్రామాల్లో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామపంచాయతీకి రూ.లక్ష చొప్పున నిధులు, 30 గుంటల స్థలంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. కొన్ని గ్రామాల్లో స్థలం లేని కారణంగా,10 గుంటల స్థలంలో ఏర్పాటు చేశారు. కొందరు సర్పంచ్‌లు స్థలాన్ని చదును చేసే క్రమంలో గ్రామపంచాయతీ నిధులతో క్రీడాప్రాంగణానికి అధిక మొత్తంలోనూ నిధులు ఖర్చు చేశారు. వీటిలో వ్యాయామానికి రెండు పోల్స్, రెండు వాలీబాల్ పోల్స్ వేయాల్సి ఉండగా వ్యాయమానికి సంబంధించిన పోల్స్ తప్ప వాలీబాల్ ఆటకు సంబంధించిన పోల్స్ ఎక్కడ కూడా కనిపించడం లేదు. పినపాక మండల పరిధిలోని క్రీడా ప్రాంగాలు ఒకటి,అర తప్పితే ఏ ఒక్క గ్రామపంచాయతీ పరిధిలో ఉపయోగకరంగా నిర్మించినదాఖలాలు లేవు. గ్రామానికి దూరంగా ఏర్పాటుచేయడంతో అవి ఎక్కడున్నాయో కూడా తెలియనిపరిస్థి నెలకొంది. దీంతో అవి అలంకారప్రాయంగా ఉన్నాయి. ప్రజాధనం నిష్ప్రయోజనంగా మారింది.

### గ్రామాల్లో దగ్గరగా ఉంటే ప్రయోజనం
### - కొప్పుల లక్ష్మణ్, వెంకట్రావ్ పేట గ్రామం...



క్రీడాప్రాంగణాలుగ్రామానికి దూరంగాఏర్పాటు చేయడంవల్ల ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. క్రీడా స్థలం గ్రామంలో ఉంటే ఉదయం వ్యాయమాలు చేసేందుకు,క్రీడలు ఆడుకునేందుకు క్రీడాకారులకు ఉపయోగకరంగా ఉంటుంది.తక్కువ స్థలంలోనైనా గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయాలి.

# తీవ్ర వర్షాభావం.. తగ్గిన వరి సాగుబడి..!

**- పెరిగిన మొక్కజొన్న పంట**
**- వందశాతం సబ్సిడీతో ఆయిల్‌పామ్ తోటల సాగు**



ప్రజాపక్షం/పాల్వంచ : సమయానికి వర్షాలు కురవకపోవటంతో మండలంలో వరి పంట, పత్తి సాగుబడి తగ్గింది. వర్షాలు సమయానికి కురవకపోవడంతో వరిపంటపై తీవ్ర ప్రభావం చూపింది. దీనితో నాలుగు వేయిల ఎకరాలలో మాత్రమే వరి పంట వేశారు. గత ఏడాది దాదాపు పదివేయిల ఎకరాలలో సాగుచేశారు. గతంతో పోల్చుకుంటే ఆరు వేయిల ఎకరాల వరి సాగు తగ్గిందని తెలుస్తోంది. అలాగే పత్తి 10,500 ఎకరాలలో సాగు చేయగా ప్రస్తుతం 10,100 ఎకరాలు కాగా మొక్కజొన్న గత సంవత్సరం 1200 ఎకరాలు కాగా ఈ ఏడాది 13,024 ఎకరాలు, అపరాలు 30, ఇతర పంటలు 200 ఎకరాలలో సాగు చేశారు. ఉద్యానవన శాఖ ఎస్‌సి, ఎస్‌టి రైతులకు డ్రిప్ వందశాతం సబ్సిడి, ఆయిల్‌ఫామ్ చెట్లకు నామ మాత్రపు ధర, ఇతర సామాజిక వర్గాలకు డ్రిప్ తొంభై శాతం సబ్సిడీ అందిస్తున్నది. కూలీల కొరత ఒకవైపు, ఉద్యానవనశాఖ అందిస్తున్న సబ్సిడీ కారణంతో రైతులు ఆయిల్ ఫామ్ తోటల వైపు మొగ్గారు. కొత్తగా 2000 ఎకరాలలో సాగు చేస్తున్నారు. అలాగే నూతనంగా సైంటిస్టులు అందించిన ఇంప్రూవ్డ్ సీడ్స్ అయిన పెసరి విత్తనాలు 160 కిలోలు, మిని వరి విత్తనాల 50 కిట్లను ఒక్కోదానికి రూ. 50/ల చొప్పున మొత్తం 200 కిలోలు అలాగే 7.80 కిలోల జీలుగు విత్తనాలను రైతులకు వ్యవసాయశాఖ అందజేసింది. అలాగే సొసైటీ ద్వారా సుమారు 60 కిలోల కంది విత్తనాలను ఉచితంగా అందజేశారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా రైతులకు 600 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా అదనంగా 400 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నది.

### నిరంతర పర్యవేక్షణ...

మండలంలో ఉన్న 23 ఎరువులు, పురుగు మందుల షాపులను వ్యవసాయశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వారానికి ఐదు షాపుల చొప్పున తనిఖీలు చేపట్టాలని సంభంధిత ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీనితో మండల అధికారులు ఖచ్చితంగా సంభంధిత దుకాణానికి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే వెళ్ళి స్టాక్ రిజిస్టర్ పరిశీలించి దాన్ని ఫెర్టిలైజర్




ఇన్‌వెంటరీ వెరిఫికేషన్ సిస్టంలో అప్‌లోడ్ చేయాలి. ఏ షాపు ఏ వారంలో తనిఖీ చేయాలి అనే వివరాలు కూడా అదే యాప్ ద్వారా అధికారులకు వచ్చిన మెసేజ్‌తో తనిఖీలు చేపట్టాలి.

### యూరియా కొరత లేదు...

తీవ్ర వర్షాభావంతో ఈ సంవత్సరం వరిసాగు భారీగా తగ్గిందని మండల వ్యవసాయాధికారి శంభో శంకర్ తెలిపారు. యూరియా కొరత ఎంత మాత్రం లేదని, రైతులకు కావలసిన దాని కన్నా అదనంగా ఉందని పేర్కొన్నారు. ఇంకా రావలసినది ఉందన్నారు. ఉద్యానవనశాఖ అందిస్తున్న సబ్సిడీతో రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేపట్టారని అన్నారు. ప్రతీ ఎరువుల షాపును నిరంతరం పర్యవేక్షిస్తూ తనిఖీలు చేస్తున్నామని అన్నారు. ఉన్న స్టాకు, విక్రయ వివరాలను క్షుణ్ణంగా పరిశీలన జరుగుతుందన్నారు. పట్టా పాస్ బుక్‌లు కలిగిన ఎస్‌సి, ఎస్‌టి రైతులు యిల్‌ఫామ్ తోటల సాగుకు సబ్సిడీ కొరకు సంభంధిత అధికారులు సంప్రదించాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో సిపిఐ నేత బొల్లోజు అయోధ్య మృతి

**-అండను కోల్పోయిన ఏజెన్సీ ప్రజలు**
**-శోక సంద్రంలో అభిమానగణం**







ప్రజాపక్షం/మణుగూరు: భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు ఎర్రజెండా నీడలో పయనించిన బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికీ, ఆదర్శాలకూ, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. మచ్చలేని మహానాయకుడు.విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా నిలిచి వెలిగారు. 78 ఏళ్ళ జీవనగమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవసూరీడాయన. నేటి రాజకీయ చదరంగంలో పదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్థ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవితాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టుగా జీవించి, కమ్యూనిస్టు యోధుడిగా అయోధ్య నిలిచారు. తనరాజకీయపయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలు గురైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు. పేదలకు భూములను పంచడంలో విశిష్ఠ పోరాటాలు నిర్వహించారు. నియోజకవర్గంలో భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐని బలోపేతం చేయటంలో కీలకపాత్ర పోషించారు. దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో పీడిత జననేతగా వెలుగొందారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన ముద్రతో ముక్కుసూటిగా అజాత శత్రువుగా, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడిగా పేరొందారు. అపార రాజకీయ అనుభవంతో పినపాక నియోజక వర్గంలో రాజకీయాలను శాశించారు. కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించడంలోను, పార్టీని విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి తన రాజకీయ చతురతతో ప్రత్యర్థులని మట్టి కరిపించారు. కమ్యూనిస్టు రాజకీయాలలో భీష్మునిగా నిలిచారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శ నంగా.. క్రమ శిక్షణకు మారుపేరుగా ఎదిగారు. పేదలకు భూ పంపిణీ, అనేక ఉద్యమాల్లో ఆయన చురుగ్గా వ్యవహరించారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణంతో ఏజెన్సీ ప్రజలు పోరాటల సారధి అండను కోల్పోయారు. అయోధ్య మరణ వార్తతో మణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా సంఘాలు, నాయకులు శోకసంద్రంలో మునిగారు. వివిధ పార్టీల నాయకులు సంతాపం ప్రకటించారు.

## నిబద్దత గల నాయకున్ని కోల్పోయాం

**-అయోధ్యకు సిపిఐ నేతల ఘన నివాళి**





ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బొల్లోజు అయోధ్య మరణంతో కమ్యూనిస్టు పార్టీ ఒక నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయిందని సిపిఐ నేతలు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన సిపిఐ నాయకుడు బొల్లోజు అయోధ్య మృతదేహాన్ని ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌కు తీసుకు వచ్చారు. సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, పాకాలపాటి వెంకటేశ్వరరావు (పెద్దాబ్బాయి), సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, ఎస్‌కె సాబీర్‌పాషా, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు అయోధ్య పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే ఎర్ర జెండా పట్టిన అయోధ్య తుదిశ్వాస వరకు ఎర్రజెండా నీడలోనే పని చేశారని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తుదిశ్వాస వరకు ప్రజల పక్షాన నిలిచిన నాయకుడన్నారు. అనేక అటుపోట్లను తట్టుకుని నిలబడిన అయోధ్య భూ పోరాటంలో పాల్గొని వందలాది ఎకరాల భూ పంపిణీ చేశారని ఆయన తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మణుగూరు ప్రాంతంలోని వివిధ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నిర్మాణం కోసం అయోధ్య విశేష కృషి చేశారని ఆయన తెలిపారు. 1980 దశకంలో అప్పటి పీపుల్స్ వార్ బెదిరింపులకు సైతం అయోధ్య భయపడలేదని హేమంతరావు తెలిపారు. సమస్యల పరిష్కారంలో ముందు వరుసలో నిలిచేవారని సమస్యల పరిష్కారం కోసం తాను ఎంచుకున్న మార్గంలో తుదివరకు పోరాడే వారన్నారు. ఆయన మరణం పేద ప్రజలకు, హక్కుల కోసం పోరాడే వారికి తీవ్ర నష్టమని ఆయన తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం పునరంకితమవుతామన్నారు. నివాళులర్పించిన వారిలో పాకాలపాటి లలిత రాజేశ్వరి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, మిరియాల రంగయ్య, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ముత్యాల సత్యనారాయణ, పలువురు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు ఉన్నారు.

# పోరాట యాదిలో అయోధ్య

**-నూనూగు మీసాల వయస్సు నుండి తుదిశ్వాస వరకు అదే పంథా**

ప్రజాపక్షం/ ఖమ్మం : మణుగూరు ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ గురించి ప్రస్తావన వస్తే దాట్ల వెంకటేశ్వర బాబు, పాకాలపాటి వెంకటేశ్వరరావు, మైసా కొండయ్య తర్వాత గుర్తుకు వచ్చేది అయోధ్యే. వెంకటేశ్వర బాబు, మైసా కొండయ్య మరణం , పాకాలపాటి పెద్దాబ్బాయి వృద్దాప్యంలోకి వచ్చిన తర్వాత రెండు దశాబ్దాలుగా మణుగూరు ప్రాంత ముఖ్యంగా పినపాక నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ అన్ని తానై నిలిచినవాడు అయోధ్య. కమ్యూనిస్టు పార్టీ పిలుపులను అమలు చేయడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేశారు. సాంప్రదాయ కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చిన అయోధ్య పైన పేర్కొన్న నాయకులతో కలిసి అనేక గ్రామాలను నిర్మించారు. విజయనగరం, చిక్కుడుగుంట, సాంబాయిగూడెం, రాజుపేట, విఠల్‌రావు నగర్, రామానుజవరం తదితర గ్రామాల ఏర్పాటులో ఆయన కృషి అజరామరం. యుక్త వయస్సులో దూకుడుగా వ్యవహరించే అయోధ్య ధైర్యశాలి. మణుగూరు ప్రాంతంలో అప్పటి పీపుల్స్‌వార్ ఉద్యమం చాలా బలంగా ఉండేది. కొండన్న, మంగన్న దళాలు ఈ ప్రాంతంలో పీపుల్స్‌వార్ ఉద్యమానికి కీలకంగా వ్యవహరించాయి కమ్యూనిస్టు పార్టీ బలమైన శక్తిగా ఉండడంతో పీపుల్స్‌వార్ నేతలు కమ్యూనిస్టు నాయకులపై దాడులు, బెదిరింపు చర్యలకు పాల్పడేవారు. ఒకకానోక దశలో పాకాల పాటి వెంకటేశ్వరరావును హతమార్చడానికి ప్రయత్నించిన అప్పటి పీపుల్స్ వార్ సాయుధులు అయోధ్యను ఒకట్రెండు సార్లు కిడ్నాప్ చేశారు. అడవుల్లోకి తీసుకెళ్లి కణతన తుపాకీ పెట్టి బెదిరించే ప్రయత్నం చేసినా అయోధ్య భయపడలేదు. తాను ఎంచుకున్న పంథా నుంచి వైదొలగలేదు. 1/70 ఉద్యమం బలంగా ఉన్నప్పుడు గిరిజనేతరుల ఆస్తుల రక్షణ కోసం పాకాలపాటి పెద్దాబ్బాయితో కలిసి పని చేశారు. మణుగూరు ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నిర్మాణంలో ఆయన కీలక భూమిక పోషించారు. హమాలీల సంఘం, గుమస్తాల సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సహా పలు సంఘాల బలోపేతం వెనక అయోధ్య కృషి ఉంది.

### కింగ్ మేకర్ అయోధ్య...

అయోధ్యను వంచించిన వారు చాలా మంది ఉన్నారు కానీ అయోధ్య





వంచనకు గురైన వారు లేరంటే అతిశయోక్తి కాదు. చాలా మంది నాయకులను అయోధ్య తయారు చేసి కింగ్ మేకర్ గా పేరొందారు. పాత బూర్గంపాడు నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ గెలుపులో ఆయన కృషి చిరస్మరణీయం. బూర్గంపాడు నుంచి సిపిఐ అభ్యర్థుల గెలుపులో అయోధ్య కృషి దాగి ఉంది.

### తెలంగాణ సాధనోద్యమంలో...

తెలంగాణ వాదిగా ముద్రపడిన అయోధ్య తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకంగా వ్యవహరించారు. పలు స్థానిక ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు. అప్పటి జిల్లా కార్యదర్శి సాంబశివరావు తో కలిసి మణుగూరు నుంచి ఖమ్మం వరకు 400 కిలో మీటర్ల పాదయాత్రలో అయోధ్య పాల్గొన్నారు. మణుగూరు ప్రాంతాభివృద్ధిపై ఆయన దృష్టి సారించారు. పారిశ్రామిక పట్టణమైన మణుగూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆయన పరితపించే వారు. ప్రజాప్రతినిధిగా ఎవరున్న మణుగూరు ప్రాంత అభివృద్ధి నిధుల కోసం ఆయన వారిచుట్టూ తిరిగి నిధుల కోసం ప్రయత్నించే వారు. మొత్తంగా అయోధ్య ఒక పోరాట శిఖరం. తన ముందు ఎవరున్నరనేది చూడకుండా ప్రజల పక్షాన నిలబడే వారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా పని చేస్తున్నప్పుడు విపక్షం మొత్తం ఓ సమస్యపై ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేసింది. ఆ సమయంలో అధికార పక్షం జెడ్పి సమావేశాన్ని వాయిదా వేసి బయటకు వెళ్లింది. జెడ్పి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న గోనెల విజయలక్ష్మి సైతం





సమావేశం నుంచి బయటకు వెళ్లడంతో ఉపాధ్యక్షునిగా ఉన్న అయోధ్య అధ్యక్షతన ఒక రోజంతా సమావేశం నిర్వహించారు. ఇది జిల్లా పరిషత్ చరిత్రలో ఒక అరుదైన ఘట్టం. అధికారుల చేత సభ్యుల ప్రశ్నలకు జవాబులు ఇప్పించి అయోధ్య తన పరిణితిని అప్పుడే చాటుకున్నారు.

# మంగపేటలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మండల పరిధిలోని మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌబర్ శర్మతో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను, ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్‌ను సిహెచ్ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు...గర్భిణీ స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు, పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించి మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థులు పుస్తక పఠనం, చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధం ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డుపై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని, వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదే విధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజు వారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు కింద కూర్చొని ఉంటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడీ టీచర్ సుజాత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి క్యాంపు కార్యాలయంలో జయశంకర్ జయంతి





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర పోరాట యోధుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి, ప్రజాకవి, యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు కాంగ్రెస్ యువజన నాయకులు తుమ్మల యుగంధర్, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్నవెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, రామకృష్ణ, మహేష్, ఉదయ్, ప్రసాద్, లతీఫ్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌సి, బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు బుధవారం ప్రొ॥ జయశంకర్ జయంతిని బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయ శంకర్ విగ్రహానికి మాజీ ఎంఎల్ఎలు సండ్ర వెంకటవీరయ్య, బానోత్ చంద్రావతి, బిఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ ఎనలేని కృషి చేశారన్నారు. జయశంకర్ ఆలోచనలను, ఆయన కన్న కలలను సాహకారం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అనునిత్యం తపించారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, సుడా మాజీ ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ , గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, శీలంశెట్టి వీరభద్రం, ఉప్పల వెంకట రమణ, తాజుద్దీన్, బిచ్చాల తిరుమలరావు, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేంద్ర, భారతి, కొల్లు పద్మ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో...

ఆచార్య జయంశకర్ జయంతిని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జయ శంకర్ జయంతి సందర్భంగా ఖానాపురం విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉన్న ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు బానోత్ కిషన్ నాయక్, బాబు నాయక్, మల్లేష్ యాదవ్, నరేష్, బాలకృష్ణ, న్యాయవాది హరినాయక్, శ్రావణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు**

**-కలెక్టరేట్ ఎదుట వంట కార్మికుల ధర్నా**






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నాచౌక్‌లో నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు సకాలంలో బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకొరగా పెరిగిన మెస్ ఛార్జీలతో విద్యార్థులకు పోషక ఆహారం అందించడం ఎలా సాధ్యమవుతుందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వంట కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ గత డిసెంబర్ నెల నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు, అల్పాహార బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. కార్మికులకు వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. వంట కార్మికులకు ప్రతి నెల గ్రీన్ చానల్ లేదా పిఎఫ్ఎంఎస్ ద్వారా బడ్జెట్ రిలీజ్ చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిల్లి భాస్కర్, నాయకులు రామారావు, నాగరాజు, రంజాన్‌బీ, పిల్లి బుచ్చాలు, వెంకటేశ్వరరావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకురాలు కుంట వెంకమ్మ, మహదేవ లక్ష్మి , కృష్ణకుమారి, నెల్లూరు కోటమ్మ, నందిని, సూరమ్మ, రాజమ్మ, తెల్లా రాణి, కనకమ్మ, మరియమ్మ, సీత, సత్యావతి, నాగలక్ష్మి , శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# వజ్రమ్మ మృతి సీపీఐకి తీరని లోటు : జమ్ముల



**ప్రజాపక్షం/చింతకాని:** రాఘువాపురం గ్రామ సీపీఐ సీనియర్ నాయకురాలు వడ్డే వజ్రమ్మ(60) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి రాఘువాపురం చేరుకుని వజ్రమ్మ మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ వజ్రమ్మ బతికినంత కాలం నిబద్ధతగల కమ్యునిస్టుగా బ్రతికిందన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు కూచిపుడి రవి, మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, నాయకులు రాసాల మోహన్‌రావు, సింగారపు సత్యనారాయణ, సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి కొల్లి రవి పాల్గొన్నారు.

# బీభత్సం సృష్టించిన ఇసుక ట్రాక్టర్

### - మహిళకు తీవ్ర గాయాలు



**ప్రజాపక్షం/పెనుబల్లి:** పెనుబల్లి మండలంలో నాయకులగుడెం వద్ద ఇసుక ట్రాక్టర్ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం కొండ్రుపాడు గ్రామం నుండి అక్రమంగా విఎంబంజర్ కు ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి నాయకుల గూడెం గ్రామంలో ఒక ఇంటి మొత్తలోకి దూసుకెళ్లింది. ఇంటి ఆవరణంలో ఇంటి పనులు చేసుకుంటున్న కాసిని రాధా రుక్మిణి అనే ఆ ఇంటి ఆమెను ట్రాక్టర్ ఢీ కొట్టింది. బాధిత మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన మహిళను స్థానికులు 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అదే సమయంలో రోడ్డు ప్రక్కన నిలుచున్న స్థానికులు ట్రాక్టర్ మీదకు దూసుకు వస్తుందన్న విషయాన్ని గ్రహించి తప్పించుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాల్లో శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా చెన్నూరులో బుధవారం తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతపై తల్లులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని సిడిపిఓ నిర్మల జ్యోతి నిర్వహించారు. ఈ సందర్భం గా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత వరకు పాలు పట్టించాలని, త్వరగా బిడ్డకు పాలు పట్టించి తాగించడం వలన వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, జీవితాంతం అనారోగ్య సమస్యలు రావని, పాలు పట్టించడం వల్ల రొమ్ము గర్భాశయ క్యాన్సర్లు రావని, తల్లులకు, బాలింతలకు గర్భిణీలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో అన్నప్రాసనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రత్తమ్మ, సూపర్వైజర్లు వెంకటమ్మ, సుజాత, భవాని లతోపాటు టీచర్లు ప్రభావతి, ఝాన్సీ , మణెమ్మ , పద్మావతి, చిట్టెమ్మ, ఉదయ్ శ్రీ , ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.

# పదిమందిపై కేసు నమోదు




**ప్రజాపక్షం/వైరా:** వైరా పట్టణంలో పలు వార్డుల్లో కోట్లపై ప్రజలకు ఇబ్బంది, వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా ఇసుక, కంకర ఇతర వస్తువులు అడ్డంగా ఉంచి ఆటంకం కలిగిస్తున్న పలువురిపై కేసులు నమోదు చేసినట్లు వైరా ఎస్సై పుప్పాల రామారావు తెలిపారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ బజార్, సత్రం బజార్, గాంధినగర్ ప్రాంతాల్లో గృహ నిర్మాణాల నిమిత్తం పలువురు రోడ్లపైన ఇసుక, కంకర, సెంట్రింగ్ ఇతర వస్తువులు రహదారుపైల ఉంచి నిర్మాణాలు కొనసాగిస్తూ వాహనాలు, మనుషుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నారని కాలనీ వాసుల ఫిర్యాదులపై పది మందిపై సిటీ పోలీస్ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేశారు. ఎవరైనా రహదారులపై వస్తువులు, వాహనాలను అడ్డంగా నిలిపి ప్రజా సౌకర్యానికి భంగం కలిగించినట్లయితే సిటీ పోలీస్ ఆక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై రామారావు తెలిపారు.

# పాఠశాలలో నోట్‌బుక్స్, టై, బెల్టులు అందజేత



**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం బిసి కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 42 మంది పిల్లలకు బెల్టులు, టైలు, నోట్‌బుక్స్, డ్రస్సులను అందించారు. తిరుపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెండో తరగతి, మూడో తరగతి చదువుతున్న పిల్లలను దత్తత తీసుకొని వీటిని అందించారు. ధాతలు జోన్ ఛైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, వాసుదేవ శాస్త్రి పిల్లలకి డ్రస్సులు, ఎరేజర్స్, పెన్సిల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వై.బుచ్చిరామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ, చింతలపూడి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపధ్యాయులు, హనుమంతరావు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పోరాట యోధుడు అయోధ్య మృతి

**- సూర్యాపేట హై వేలో జరిగిన రోడ్డు ప్రమాదం**
**- నివాళ్లర్పించిన సిపిఐ రాష్ట్ర, జిల్లా నేతలు**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య (70) బుధవారం తెల్లవారుఝామున సూర్యాపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాద్‌లో వైద్యం చేయించుకుని గురువారం జరగనున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళుతుండగా ప్రమాదానికి గురై ఆయన మృత్యువాత పడ్డారు. డ్రైవర్ రమేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. సూర్యపేట ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్‌కు పార్టీశ్రేణుల సందర్శనార్థం తరలించారు. సిపిఐ, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అయోధ్య మృత దేహంపై పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో అయోధ్య కమ్యూనిస్టు నేతగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని చెప్పారు. జిల్లా రాజకీయాలను శాశించే స్థాయికి కమ్యూనిస్టు పార్టీని తీసుకెళ్లాడని చెప్పారు. మణుగూరు ప్రాంతంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీని నిలబెట్టి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌గా, ప్రజాప్రతినిధిగా



పనిచేసి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ప్రజా,భూ పోరాటాలకు ఆయోధ్య నాయకత్వం వహించారని చెప్పారు. భద్రాద్రి జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఒక బలమైన నాయకున్ని కోల్పోయిందని, అయోధ్య మృతి ప్రజా ఉధ్యమాలకు, కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని, ఆయన ఆశయాల సాధన కోసం పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెం పట్టణ పురవీధుల మీదుగా భారీ ఉరేగింపుతో వీడ్కోలు పలికారు. నివాళ్లర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయూమ్ ఖురేషీ, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, భూక్యా ధస్రు, వాసిరెడ్డి మురళీ, ఉప్పుశెట్టి రాహూల్, ఎస్‌కె ఫహీం, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, జి వీరస్వామి, మునిగడప వెంకటేశ్వరరావు, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, పద్మ, ధనలక్ష్మి, దార శ్రీను, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట యోధున్ని కోల్పోయాం : రావులపల్లి రవి

**ప్రజాపక్షం/భద్రాచలం :** పోరాటయోధుడు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అకాల మరణం బాధాకరమని, మంచి పోరాటా యోధున్ని కోల్పోయామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. ఈ మేరకు స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సంతాప సభలో అయోధ్య చిత్రపటానికి ఆయన పూల మాలుల వేసి నివాళ్లర్పించారు. ముందుగా పార్టీ పతాకాన్ని నాయకులు మీసాల భాస్కర్ రావు అవనతం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కనీస సౌకర్యాలు లేని రోజుల్లో ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో సిపిఐ విస్తరణకు అయోధ్య ఎనలేని కృషి చేశారన్నారు. బుధవారం ఉదయం సూర్యపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడి కక్కడే మృతి చెందడం జీర్ణించుకోలేని విషయం అని,డ్రైవర్ రమేష్ ప్రమాదంలో గాయాలపాలయ్యారని చెప్పారు. దాదాపు 40ఏళ్లుగా ఈ ప్రాంతంలో సిపిఐ సిపిఐ కీలక నేతగా అయోధ్య ఎంతో గుర్తింపు పొందారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా జెడ్పి ఉపాధ్యక్షులుగా పనిచేశారని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ మర



ణించారని, ఆయన మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లాను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మారెడ్డి శివాజీ, ఎస్‌విఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, మహేష్, శోభన్, కంభంమెట్టు శ్రీనివాస్, రామారావు, వేణు, సాయిరాం, సాయి, శివ, బాలరాజు, రాము, మహిళా నాయకురాళ్లు కుమారి, ఉమ, రమణక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రణాళికతో ముందుకు సాగాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుతూ ముందుకు సాగాలని పాల్వంచ ప్రభుత్వ ( అటానమస్ ) డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. పద్మ అన్నారు. మండల పరిధి లక్ష్మిదేవిపల్లిలో గల పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుదవారం ఓరియెంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో సుమారు 500 మంది విద్యార్థులు కళాశాలలో ప్రవేశం పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో పాల్వంచ డిగ్రీ కళాశాల ఏ గ్రేడ్‌లో ఉందన్నారు. ఇలాంటి కళాశాలలో



చేరటం వారి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవటమేనన్నారు. ఎన్ని వేల మైళ్ళ దూరం నడవాలన్నా ఒక్క అడుగుతోనే మొదలవుతుందని అలాగే మీరు చదువును క్రమశిక్షణతో చదువుతూ ఆశయ సాధన కోసం ..ఒక్కో మెట్టు ఎక్కుతూ పైకి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసి కో ఆర్డినేటర్ జే. మాధవి, సూపరిండెంట్ విజయ ప్రసాద్, సీనియర్ ఫ్యాకల్టి మెంబర్స్ టి. అరుణ కుమారి, కొండలరావు, వేముల కామేశ్వరరావు, శెట్టి స్వరూపరాణి, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, శ్రీదేవి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు చెందిన సామాజిక తనీఖీ నివేదికల పై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజావేదిక ను నిర్వహించారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీలలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు




జరిగిన పనుల పై గ్రామాల వారీగా సోషల్ ఆడిట్ నిర్వహించిన పనులపై సామాజిక తనీఖీ నిర్వహించారు. మొత్తం 32 గ్రామ పంచాయతీలకు గాను, 11 గ్రామపంచాయతీలు పూర్తిగా నివేదికలు పూర్తి చేశారు. వీటిలో పలు గ్రామాలలో మష్టర్ల నమోదు లో దిద్దుబాటు ఉన్నట్లు గుర్తించారు. మరి కొన్ని పంచాయతీలలో ఉపాధి నిధులతో నాటిన మొక్కలు ఎండిపోయినట్లు తేలింది. పంట కాలువలు చెత్తచెదారం తో నిండి ఉన్నట్లు నివేదికలో వివరించారు. ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు రికవరీ చేయాలని ఆదేశించారు. పలు పంచాయతీలకు చెందిన కొంత మంది అవకతవకలు జరిగినట్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు. గురువారం సాయంత్రం వరకు సామాజిక తనీఖీ ప్రజావేదిక జరుగుతుందని అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఆర్డీఏ అడిషనల్ పీడీ శిరీష మాట్లాడారు... మండలం లోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీదేవి, అంబుస్మేన్ రమేష్, డీవీవో సక్రియ, ఏవీఓ పవన్, వీరయ్య, ఎస్ఆర్పి చెన్నకేశవ్ లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్,ఈజీఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య మృతికి సిపిఐ సంతాపం

**ప్రజాపక్షం/ ఇల్లందు :** సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బుల్లోజు అయోధ్య బుధవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయనకు ఇల్లందు సిపిఐ పార్టీ శ్రేణులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. సారయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, మణుగూరు ప్రాంతంలో ఉద్యమాలు చేసిన వ్యక్తి అని, పినపాక నియోజకవర్గంలో సిపిఐ పార్టీని మూడు సార్లుగా ఎమ్మెల్యేగా గెలిపించడంలో కీలక పాత్ర పోషించారని, గిరిజన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కీలక పాత్ర పోషించారన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణంలో అయోధ్య పాత్ర చిరస్మరణీయమన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజల కోసం శ్రమించారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని పేర్కొన్నారు. ఈ సంతాప సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి బొప్పి శెట్టి సత్యనారాయణ, ఏఐటియుసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు కమటం చంద్రకళ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త జయశంకర్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త ప్రొ. జయశంకర్ అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసిలో జిల్లా



వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా జిల్లా కలెక్టర్ తోపాటు అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని చెప్పారు.ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1969 నాటి తెలంగాణ తొలిదశ ఉధ్యమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. రాష్ట్రాభివృద్ది కోసం ప్రణాళికలు రచించారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శౌరబ్ శర్మ, సిపిఓ సంజీవరావు, బిసి సంక్షేమాధికారి ఇందిర, జిల్లా వైద్యాధికారి విజయలక్ష్మి, టిసిఓ రుక్మిణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి, నీరు నమూనా పరీక్షలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రైతు మిత్ర ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మట్టి, నీటి నమూనాలను ఉచితగా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి యం. రాధ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రైతు మిత్ర ఆధ్వర్యంలో బుధవారం ఉచితంగా మట్టి, నీటి నమూన పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.



రైతులు పొలంలో నేల, నీరులో ఉండే ఉదజని, సూచిక లవణ శాతముల కొలమానం కొరకు పీహెచ్ మరియు ఈసీ మీటర్ల ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రైతు మిత్ర నిర్వహాకులను ప్రత్యేకంగా అభినందించారు. రైతులకు విక్రయించే ప్రతీ వస్తువు కురశీదులు అందించాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహాణ ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అదే విధంగా రైతులు నానో యూరియా గురించి అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఖర్చులు తగ్గి.. అదిక దిగుబడి ఆదాయం వస్తుందని అన్నారు. రైతుల ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అవినాష్, పి.రామారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్‌లో వైద్య శిభిరం

**ప్రజాపక్షం/పాల్వంచ :** ఉల్వనూర్ ప్రాథమిక గిరిజన ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాల్వంచ బొల్లోరుగూడెంలో గల ఎస్‌టి బాలికల వసతి గృహంలో బుదవారం వైద్య శిభిరం నిర్వహించారు. జలుబు, దగ్గు, ఎలర్జీకి వైద్య చికిత్స అందించారు. అనుమానితులకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్



తదితర పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్యం, శుభ్రతపై అవగాహన కల్పించారు. చేతులను శుభ్రంగా సబ్బుతో కడగాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దేవేందర్, సిబ్బంది రామిరెడ్డి, శంకర్, ఆశా కార్యకర్తలు, హాస్టల్ వార్డెన్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి జయంశంకర్

**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ దీప్తి ప్రొ.జయశంకర్ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో జయశంకర్ 91వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ యువతలో మనోధైర్యాన్ని నింపి 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించేందుకు పరితపించారని చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల దరిచేరే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, హరీష్ లక్ష్మి నారాయణ, రమేష్, ఉదయ్ ప్రభాకర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిఎంఆర్ ద్వారా ఆశా కార్యకర్తలకు శిక్షణ




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ ఆధ్వర్యంలో ఆశాలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కళావతిబాయి తెలిపారు. స్ఫూర్తి మీటింగ్ హాల్‌లో నిర్వహించిన మూడురోజుల కార్యక్రమంలో ఐసిఎంఆర్ సెంట్రల్ టీమ్ బాధ్యులు డాక్టర్ స్వాతి, రోహిత్ గాగ్రా లు శిక్షణనిచ్చారు. శిక్షణలో భాగంగా రేపటి నుండి ఒక్కో ఆశా కార్యకర్తతో పాటు శిక్షణ పొందిన ఐసిఎంఆర్ సర్వేయర్లు ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఇండ్లను సందర్శించి హైపర్ టెన్షన్, మధుమేహం తదితర వ్యాధిగ్రస్తులు మందులు వాడుతున్నారా లేదా వ్యాధి పరిస్థితి గురించి తెలుసుకుంటారని కళావతి బాయి తెలిపారు. ఆరోగ్య సలహాలు ఇవ్వడంతో పాటు మానసిక ప్రశాంతతకు తగు సూచనలు చేస్తారని ఆమె తెలిపారు. ఐసిఎంఆర్‌లో సర్వేయర్లు సేకరించిన విషయాలను విశ్లేషణ చేసి అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని కళావతిబాయి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ మురళి, సూపర్‌వైపర్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుని సర్వే చేయడం లేదు

**-ఓ రైతు ఆవేదన**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భూమి సర్వే చేసేందుకు లంచం అడిగాడని ఒప్పందం చేసుకున్న తర్వాత తన భూమి సర్వే చేయకపోగా అసలు స్పందించడం లేదని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన బోనకల్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గాదె శేషారెడ్డి బుధవారం ఈ విషయాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... బ్రాహ్మణపల్లి రెవెన్యూలో ఉన్న తన భూమిని సర్వే చేసేందుకు ఐదు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నానని అనంతరం సర్వేయర్‌ను కలిసి వివరించగా చలానా తీయమన్నారని ట్రెజరీలో చలానా కూడా తీశానని శేషారెడ్డి తెలిపారు. చలానా తీసిన తర్వాత రూ. 10వేలు ఇస్తే సర్వే చేస్తానన్నాడని తొలుత రెండు వేలు ఇచ్చానని మిగిలినవి సర్వే చేసిన రోజు ఇస్తానని తెలపగా సర్వేయర్ కృష్ణమూర్తి సరేనన్నాడని ఆయన తెలిపారు. అప్పటి నుంచి సర్వేయర్ స్పందించడం లేదని ఈ విషయమై కలెక్టర్, తహసీల్దార్ సహా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తన భూమి సర్వే చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని శేషారెడ్డి కోరారు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం



**టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు**

**ప్రజాపక్షం/తల్లాడ :** సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని సమాజంలో ఉన్న న్యాయ అన్యాయాలను ప్రజలకు తెలియపరుస్తు సామాజిక అభివృద్దే ధ్యేయంగా జర్నలిస్టులు పనిచేయాలని టియుడబ్లుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం తల్లాడలోని ఆర్‌బి గార్డెన్‌లో జరిగిన జర్నలిస్టుల సభలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్లుజె (ఐజెయు) ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం టియుడబ్లుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎస్సై రామారావు, తల్లాడ ఎంపిడిఓ సురేష్, తహశీల్దార్ సురేష్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులు, తల్లాడ ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నమ్మకానికి మారుపేరు సుందరం

**-దేశ వ్యాప్తంగా బ్రాంచీలు.. కోట్లలో రుణాలు**
**-ఖమ్మంలో హోమ్ లోన్ ప్రాంగణం ప్రారంభం**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** వినియోగదారుల నమ్మకానికి మారుపేరుగా సుందరం ఫైనాన్స్ నిలిచిందని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ బ్రాంచీలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్నామని నేషనల్ బిజినెస్ సేల్స్ హెడ్ జి. ఆనందన్, ప్రాజెక్టు చానెల్ రిలేషన్ షిప్ జనరల్ మేనేజర్ కుమరేష్ బాలసుబ్రమణ్యం తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డులో కటకం హోండా షోరూం పైన కొత్త ప్రాంగణంలో శాఖను వారు ప్రారంభించారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఏరియా హెడ్ ద్వారంపూడి సత్యనారాయణరెడ్డి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజినల్ హెడ్ మల్లేష్, ఖమ్మం క్లస్టర్ హెడ్ మంగళగిరి నాగరవిప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ మౌలాలి, చానల్ రిలేషన్‌షిప్ ఏజిఎం శ్యాంచంద్రన్, ఏజిఎం శివ వినోద్‌కుమార్, రూలోన్స్ లలిత ఆదిత్య తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనందన్, కుమరేష్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కోసం ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో సత్వరం రుణాన్ని మంజూరు చేస్తున్నామని తెలిపారు. సుందరం పరిధిలో పత్రాల భద్రత కోసం అత్యాధునీక మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని రుణ నిబంధనలు తెలియజేయడంలో ఎటువంటి అస్పష్టత ఉండదన్నారు. గృహ, స్థలం, బదలాయింపు, ఇంటి విస్తరణ, అదనపు రుణాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధించి సేవలను అందజేస్తామన్నారు. తమ సంస్థ సుందరం ఫైనాన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో విస్తరించిందని ఈ క్రమంలో ఖమ్మం బ్రాంచ్ మెరుగైన స్థానంలో ఉందని ఆనందన్, కుమరేష్ లు తెలిపారు. 600 మంది కస్టమర్లతో రూ. 200 కోట్ల టర్నోవర్‌తో నిర్వీరామంగా సాగుతుందని మరో రూ. 100 కోట్ల లక్ష్యంతో పని చేస్తున్నామని వారు తెలిపారు. సుందరం ఫైనాన్స్‌కు సంబంధించి 2500 మందికి వివిధ రకాల సేవలు అందిస్తున్నామన్నారు. అల్పాదాయ వర్గాలకు రుణాలు అందజేయడం ద్వారా గృహ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నామని ఏడువేల రూపాయల నెలసరి ఆదాయం వచ్చే ప్రతి ఒక్కరికి తమ సంస్థ రుణాలను అందజేస్తుందన్నారు. చిన్న చిన్న సమస్యలను పట్టించుకోకుండా 99 శాతం మందికి రుణాలు అందజేసేందుకు ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుందరం ఫైనాన్స్ సంస్థ ఉద్యోగులు, సంస్థ వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు అయోధ్య అంత్యక్రియలు



**ప్రజాపక్షం/ మణుగూరు :** బుధవారం రోడ్డు ప్రమాదం లో మృతిచెందిన సిపిఐ నేత అయోధ్య అంత్యక్రియలు గురువారం మణుగూరు మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో జరుగుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా నేడొక ప్రకటనలో తెలిపారు. అంతిమ యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పాషా తెలిపారు. రామానుజవరం గ్రామంలో సంస్మరణ సభ జరుగుతుందని ఆయన తెలిపారు.

# అయోధ్య మృతి పట్ల సిపిఎం సంతాపం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సిపిఐ రాష్ట్ర నాయకులు బొల్లోజు అయోధ్య ఆకస్మిక మృతి పట్ల సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. బుధవారం తెల్లవారుజామున సూర్యాపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అయోధ్య మృతి చెందారు. ఆయన మరణం పట్ల సిపిఎం జిల్లా కమిటీ తరుపున సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి పినపాక నియోజక వర్గంలో కమ్యూనిస్టు పార్టీ నేతగా, అక్కడి గిరిజనులకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు పార్టీకి ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. అయోధ్య కుటుంబ సభ్యులకు, సిపిఐ శ్రేణులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# అత్యాచారం కేసులో 20 సంవత్సరాల జైలు శిక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో చెరుకూరి లాలయ్య అనే నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష, రూ. 50వేల జరిమానా విధిస్తూ ఖమ్మం జిల్లా పోక్సో న్యాయస్థానం ఇంచార్జి న్యాయమూర్తి ఉమాదేవి బుధవారం తీర్పునిచ్చారు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన మైనర్ బాలికను ఇంట్లోకి తీసుకెళ్లి నిందితుడు లాలయ్య అసభ్యంగా ప్రవర్తించాడని గతేడాది ఫిబ్రవరి రెండున వైరా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. ఆ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పైన పేర్కొన్న తీర్పును వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరుపున పిపి ఎండి ఇర్షాద్ వాదించగా కోర్టు కానిస్టేబుల్ చిరంజీవి, లైజన్ అధికారి శ్రీకాంత్, నాగేశ్వరరావు, హోంగార్డు సహకరించారు.

# తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం





**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి బహదూర్, దేవబత్తిని సీతారాములను టియుడబ్లుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, వైరా ఎస్సై రామారావు, తల్లాడ తహశీల్దార్ సురేష్ కుమార్, ఎంపిడిఓ సురేష్‌బాబులు ఘనంగా సన్మానించారు. బుధవారం తల్లాడలోని ఆర్‌బి గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులతోపాటు గౌరవ అధ్యక్షులు టికె ప్రసన్నన్ కమిటి బాధ్యులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబూరావు, ఇటికల చలపతిగౌడ్, ఇస్నేపల్లి శ్రీనివాస్, ఇనుపనూరు కుటుంబరావు, నారపోగు ప్రసాద్, జి నరసింహారావు, గొల్లమందల ప్రేమ్‌కుమార్, కొత్తపల్లి విజయ్, కాంపాటి రవి, బాణోత్ నరేష్, రేగళ్ల శ్రీను, బోనాసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు



**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ పోలీసులు బుధవారం తల్లాడ ప్రధాన కూడలిలో వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ వాహనాల తనిఖీలు ప్రక్రియలోబాగంగా నంబర్ ప్లేట్స్ లేని 51 వాహనాలకు పైగా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వాహన దారులు ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తప్పనిసరిగా పాటించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై వెంకటేష్; పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాసరావు, నరసింహారావు, నరేష్, అజారుద్దీన్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం తీసుకోవాలి




**ప్రజాపక్షం/బూర్గంపాడు:** తల్లులు, గర్భిణీలు పోషక విలువతో కూడిన ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్ స్వరాజ్యం అన్నారు. బుధవారం లక్ష్మీపురం గ్రామంలోని 3వ అంగన్వాడీ కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు రోజుకో కార్యక్రమంపై తల్లులకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. తల్లిపాలలో మాంసకృత్తులు, విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుందని, బిడ్డ జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల పాటు రోజు ఎనిమిది నుండి పది సార్లు తల్లిపాలు ఇవ్వాలన్నారు. పోషకల విలువలు ఉన్న పాలు చేపలు గుడ్లు తాజా కూరగాయాలు, పండ్లు, మొలకెత్తిన విత్తనాలు తగిన మోతాదులో తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో లక్ష్మీపురం అంగన్వాడీ టీచర్స్ బి భూ లక్ష్మి , బి దేవకరుణ, పి వెంకటమ్మ, సిబ్బంది పి అక్కమ్మ, కే ఉషారాణి, హెచ్‌వి ఆర్ రమణ, ఏఎన్ఎం ఎస్ రోషమ్మ, ఆశ ఎం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.